క్లుప్తంగా

నేడు పాడిరైతుల ధర్నా

ఆమనగల్లు: పట్టణంలో బుధవారం బీఆర్ఎస్, పాడిరైతుల ఆధ్వర్యంలో విజయ డెయిరీ పాడి రైతులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నట్లు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయ డెయిరీకి గతంలో పాలుపోసే రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత మూడు నెలలు గడుస్తున్నా పాలబిల్లులు చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిర్వహించే ఈ ధర్నాకు పాడిరైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పత్యానాయక్ కోరారు.

రేపు రాజకీయ పక్షాలతో సమావేశం

కడ్తాల్: రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

మంచాల: ఆరుట్ల నుంచి బోడ కొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఎం నాయకులు ఆర్అండ్‌బీ శాఖ ఏఈ వినోద్‌కుమార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు బాగ లేక పోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. వర్షాకాలం మరింత అధ్వానంగా మారి వాహనాల రాక పోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆరుట్ల నుంచి వయా చెన్నారెడ్డి గూడ మీదుగా బోడ కొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, స్వామి, చంద్రయ్య, పాండు, సురేష్, కృష్ణ, ప్రభాకర్, ప్రవీణ్, జంగయ్య, విక్రమ్, పరమేష్ పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి



తలకొండపల్లిలో విశ్వకర్మ జయంతి వేడుకలు

తలకొండపల్లి: మండల కేంద్రంలో మంగళవారం వివిధ వృత్తులవారు విశ్వకర్మ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గాలి, నీరు, ఆకాశం, భూమి, అగ్ని పంచభూతముల ఆవిర్భావమే విశ్వకర్మ అని, విశ్వకర్మయే సృష్టికర్త అని పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు.

మజీద్‌పూర్‌లో...

అబ్దుల్లాపూర్‌మెట్: మజీద్‌పూర్ గ్రామం ఇందిరమ్మకాలనీలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు ఎర్రవెల్లి భిక్షపతిచారి, అధ్యక్షుడు నారోజు రాజారాంచారి, ప్రధాన కార్యదర్శి సతీశ్‌చారి, కోశాధికారి వెంకటేష్‌చారి, సభ్యులు శంకర్‌చారి, వెంకటాచారి, రాఘవేందర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం




ఇబ్రహీంపట్నం: ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి

కడ్తాల్: స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం చేపట్టిందని తహసీల్దార్ షేక్ ముంతాజ్ బేగం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో 'స్వచ్ఛ తాహీ సేవ' కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం స్థానికులతో కలిసి 'మాకే నామ్ ఏక్ పేడ్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బర్ల మంగజగదీశ్వర్, కమిషనర్ రవీంద్రసాగర్, కౌన్సిలర్ మమత పాల్గొన్నారు.



కడ్తాల్: ముద్విన్‌లో మొక్క నాటుతున్న తహసీల్దార్ షేక్ ముంతాజ్ బేగం



ఇబ్రహీంపట్నం: ప్రజాభవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



యాచారం: గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జెండావిష్కరించిన ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తదితరులు



ఇబ్రహీంపట్నం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్‌రెడ్డి

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమనగల్లు, ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయాలపై, తహసీల్దార్ కార్యాలయాలపై ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, ప్రత్యేకాధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల పోలిస్‌స్టేషన్లో జెండా ఎగురవేస్తున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి



మాడ్గుల: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో పద్మావతి



కడ్తాల్: పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండా ఎగురవేసిన సీఐ శివప్రసాద్



ఆమనగల్లు: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్



ఆమనగల్లు: పోలీస్ స్టేషన్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్



తుర్కయంజాల్: జెండావిష్కరణలో మున్సిపల్ చైర్మన్ మల్‌రెడ్డి అనురాధ తదితరులు



మంచాల: ప్రజా పాలనలో ఎంపీడీవో బాల శంకర్ తదితరులు

సాయుధ పోరాటం చేసింది కమ్యూనిస్టులే



మంచాల: కాంచం కృష్ణ మూర్తి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మంచాల: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసింది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పగుడాల యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాంచం కృష్ణ మూర్తి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్యాం సుందర్, రావుల జంగయ్య, బుగ్గ రాములు, రాజు, మమత, స్వామి, అజయ్ బాస్ పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: మండల పరిధిలోని కొమ్మొనిబాయికి చెందిన బర్ల శివయ్య స్థూపం వద్ద ఆయన మనవడు బర్ల శ్రీశైలం ఎర్రజెండా ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, శ్రీమన్నారాయణ, పి. బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, పెద్దయ్య, మస్కు అరుణ, పుష్ప, రాజశేఖర్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్: నిజాం రాజు రాచరికపు పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలోని అన్నీ వర్గాల ప్రజలు నడిపిన ప్రజాపోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహా అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న భూ పోరాట కేంద్రమైన రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3లో తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ వార్షికోత్సవ సభలో నర్సింహా మాట్లాడారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్!



కొంగరకలాన్ తండాకు వెళ్లేదారిలో ధ్వంసమైన మ్యాన్ హోల్

ఇబ్రహీంపట్నం రూరల్: మ్యాన్‌హోళ్లకు మర్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు. ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్‌లో మ్యాన్‌హోల్ పగిలింది. దీన్ని పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంగరకలాన్ చౌరస్తా నుంచి కొంగరకలాన్ తండాకు వెళ్లే దారిలో నడిరోడ్డుపై ఇలా మ్యాన్‌హోల్ పగిలి దర్శనమిస్తుంది. ఈ విషయాన్ని పట్టించుకుని మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

గ్రామ అభివృద్ధే ధ్యేయం

తలకొండపల్లి: గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే తన ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తాగునీరు, మురుగు కాల్వలు, అండర్ డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానన్నారు. పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజీల్లో మురికి నీరు పోక అధ్వానంగా తయారయ్యాయి. మంగళవారం ఈ విషయం గురించి డోకూరి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. వెంటనే అండర్ డ్రైనేజీల నిర్మాణం, మరమ్మతులు చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు. అనంతరం తన సొంత డబ్బులను వెచ్చించి 10మేన్ హోల్ బిళ్లలను తెప్పించి గ్రామస్తులకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోగు రమేశ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, సీనియర్ నేత తిరుపతిరెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

ఆత్మ బలిదానాలతో తెలంగాణ సాకారం



తలకొండపల్లి: జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



మంచాల: జెండాకు వందనం చేస్తున్న జంగయ్య గౌడ్ తదితరులు

తలకొండపల్లి: ఎంతో మంది అమరుల ఆత్మ బలిదానాలు, త్యాగాలతోనే తెలంగాణకు నియంతృత్వం నుంచి స్వాతంత్ర్యం సిద్ధించిందని బీజేపీ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణకు విముక్తి లభించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్, బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్, సీనియర్ నేత కుమార్, మాజీ ఎంపీటీసీ హేమరాజు, మహేశ్, శ్రీశైలం యాదవ్, శాంతకుమారి, యాదయ్య, కుమార్‌గౌడ్, గణేశ్, బాలకృష్ణ, శ్రీను, భగవంత్, ప్రహ్లద్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. గ్రామ చౌరస్తాలో జాతీయ జెండా ఎగుర వేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పొందాల జంగయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, కొంగర వెంకట్‌రెడ్డి, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు మంగళవారం చల్లంపల్లి గ్రామంలోని సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ 2013లో రూ.2 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించానని, అప్పట్లో సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమి ఇచ్చిన రైతుకు రూ.3లక్షలతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించామని గుర్తు చేశారు. కొన్ని రోజులుగా లో పవర్ కారణంగా చల్లంపల్లి, సాలార్‌పూర్ గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం గౌడ్, కొమురయ్య, రాజేందర్‌యాదవ్, మర్ల వెంకటేశ్, సాయిలు, గుర్క శ్రీశైలం, శివనందచారి, రామస్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

శోభాయమానంగా వినాయక నిమజ్జనం



ఇబ్రహీంపట్నం: యువతియువకుల ఆటపాటల నడుమ గణనాథుని ఊరేగింపు



తుర్కయంజాల్: నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న మల్‌రెడ్డి అనురాధ, కమిషనర్ కె అమరేందర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం: తొమ్మిది రోజులపాటు దూపదీప నైవేధ్యాలతో, భజనలతో పూజలందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవం జోరుగా సాగుతుంది. ఇబ్రహీంపట్నం గోశాల తట్టిఖానా, శేరిగూడ చెక్ డ్యాంల్లో గణేశులను నిమజ్జనం చేస్తున్నారు. మంగళవారం పెద్ద సంఖ్యలో ఆయా మండపాల్లోని గణనాథులను పెద్దసంఖ్యలో నిమజ్జనం చేశారు. ఇబ్రహీంపట్నం సాయిరాంనగర్ కాలనీలోని బంగారు మైసమ్మ ఆలయం వద్ద నెలకొల్పిన మండపం వద్ద వినాయకుని లడ్డూ ప్రసాదాన్ని కర్ణంగూడ మాజీ ఉపసర్పంచ్ దేవేందర్‌గౌడ్ రూ. 63 వేలకు దక్కించుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, కమిషనర్ రవీంద్రసాగర్‌లు ఏర్పాట్లను పరిశీలించారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: బావితండా గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నవేములోని బావితండాలో, భగత్‌సింగ్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి 11 రోజుల పూజల అనంతరం మంగళవారం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా నిర్వహిచిన లడ్డూ ప్రసాద వేలంలో రూ.96,116లకు దేపావత్ పత్యానాయక్ సొంతం చేసుకోగా, చిన్న లడ్డూను రూ.40,116లకు కేతావత్ చందర్, కలశాన్ని దేపావత్ లాలు రూ. 6,816లకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పత్యానాయక్, ఉత్సవ కమిటీ సభ్యుడు శంకర్, ధర్మ, చందర్, లాలు, దశరత్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: లడ్డూ, కలశాన్ని కైవసం చేసుకున్న దేపావత్ పత్యానాయక్, చందర్, లాలు



అబ్దుల్లాపూర్‌మెట్: పూజలో పెద్దఅంబర్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి తదితరులు

తలనీలాలు పోగు చేసుకునేందుకు వేలం

కడ్తాల్: మైసిగండి మైసమ్మ దేవత శివాలయ రామాలయాల పరిధిలో ఏడాది పాటు తలనీలాలు పోగు చేసుకునే హక్కుకు మంగళవారం ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ అధికారులు వేలం నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం ఐదుగురు వ్యక్తులు పాల్గొనగా, అత్యధిక పాట పాడిన హైదరాబాద్‌కు చెందిన జె.దుర్గాప్రసాద్ రూ.2.12లక్షలకు తలనీలాలు పోగు చేసుకునే హక్కును కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి ప్రణీత్‌కుమార్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలీ, ఈవో స్నేహలత, ఆర్‌పీ భాస్కర్, సిబ్బంది చంద్రయ్య, కృష్ణ, రాములు, బాలబ్రహ్మచారి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మకు పూజలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి భక్తులు బారుల తీరారు. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలో ఉన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, బోనం నైవేద్యం సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలన సాగిస్తున్న సీఎం



ఇబ్రహీంపట్నం: అంబేద్కర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలన సాగిస్తున్నారని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్‌లు ఆరోపించారు. రాష్ట్ర సచివాలయం ముందు దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చారన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధి విగ్రహం ఏర్పాటును నిరసిస్తూ పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయంలోని తెలంగాణతల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంగలి రఘు, గుత్తి బాల స్వామి, సరిత పంతునాయక్, దోనాదుల కుమార్, దోనాదుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం నీచమైన చర్యగా బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మడుపు వేణుగోపాల్‌రావు, చితకింది వీరేశ్, కరుణాకర్, గరిగే శేఖర్‌గౌడ్, కానుగుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న గంప వెంకటేశ్, పత్యానాయక్

కడ్తాల్‌లో..

కడ్తాల్: తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం బాధాకరమని, ఈ చర్య యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని అవమానపర్చడమేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చర్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరెడ్డిలతో కలిసి ఆయన క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, లాయక్‌అలీ, లక్ష్మణ్‌చారి, రామకృష్ణ, అంజి, రమేశ్, మహేశ్, శ్రీకాంత్, అబ్బు రమేశ్ పాల్గొన్నారు.